క్లుప్తంగా

సొంత నిధులతో వాటర్ ప్లాంట్



వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న పాపిరెడ్డి దంపతులు

శంకర్‌పల్లి: మున్సిపాలిటీ పరిధిలోని సింగాపూర్‌లో 10వ వార్డు కౌన్సిలర్ లావణ్య తన సొంత నిధులు రూ.5లక్షలతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. దీనిని గణతంత్ర దినోత్సవం సందర్భంగా తన అత్తమామలు బొడ్డు పాపిరెడ్డి, పద్మమ్మ ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఈ వాటర్ ప్లాంట్ ద్వారా సింగాపూర్ వాసులకు ఉచితంగా శుద్ధమైన తాగునీరు(ఫిల్టర్) అందించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో సింగాపూర్ వాసులు శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, ప్రవీణ్, శ్రీకాంత్‌రెడ్డి, దేవయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ కమిటీ చైర్మన్‌కు సన్మానం



చైర్మన్‌ను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

షాద్‌నగర్: గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన మదన్‌మోహన్ రెడ్డిని ఆదివారం ఘనంగా పలువురు విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని మొగిలిగిద్ద ఉన్నత పాఠశాల 1988 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు పట్టణంలోని గ్రంథాలయంలో చైర్మన్ మదన్‌మోహన్‌రెడ్డికి పూలమాలలు వేసి, శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ రవీందర్‌రెడ్డి, ఫణికుమార్, ఆనంద్‌కుమార్, మహమూద్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్‌చార్జి భీమ్‌భరత్



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న భీమ్‌భరత్

మొయినాబాద్‌రూరల్: పేదలకు సీఎం సహాయ నిధి వరంలా మారిందని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్‌చార్జి భీమ్‌భరత్ అన్నారు. ఆదివారం అజీజ్‌నగర్ చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మండలంలోని ఎనిమిది మందికి మంజూరైన 3.87లక్షల రూపాయల విలువగల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మానయ్య, నాయకులు సతీశ్, మహేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, భిక్షపతి, కృష్ణారెడ్డి, కొత్త జైపాల్‌రెడ్డి, సత్యనారాయణ, మాధవరెడ్డి, రాజు, వెంకట్‌రెడ్డి, భద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మొయినాబాద్: మొయినాబాద్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మండల పరిధిలోని టౌన్, పెద్దమంగళారం, అమీర్‌గూడ, శ్రీరాంనగర్, సురంగల్, చిలుకూరు, ఎన్కేపల్లి, హిమాయత్‌నగర్, ముర్తూజగూడ గ్రామాల్లో సోమవారం సాయంత్రం 4 గంటల నుంచి 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈలు హమునాయక్, శివరామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు, రైతులు సహకరించాలని వారు కోరారు.

ఉద్యమకారుల మండల కమిటీ ఎన్నిక

షాద్‌నగర్: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం ఫరూఖ్‌నగర్ మండల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని రెడ్డి సంఘం హాల్‌లో సంఘం డివిజన్ అధ్యక్షుడు పంది వెంకట్‌రాంరెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడిగా దొడ్డి రవీందర్, గౌరవాధ్యక్షుడిగా బాలునాయక్, సలహాదారుడిగా వహీద్‌గోరి, ఉపాధ్యక్షులుగా మహిపాల్‌గౌడ్, ఎల్లోజి, సంతోష్‌గౌడ్, పాముల బాల్‌రాజ్, ప్రధాన కార్యదర్శిగా తుపాకుల రవికుమార్, సహాయ కార్యదర్శిగా సునీల్‌రెడ్డి, ప్రవీణ్, రవికుమార్, శేఖర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా అశోక్‌రెడ్డి, కోశాధికారిగా చంద్రశేఖర్, ఉపకోశాధికారిగా మాసయ్య, సభ్యులుగా మామిడిపల్లి శ్రీను, క్రాంతి, సురేశ్, అంజయ్య, హన్మంద్‌రెడ్డి, రవి, శివ, మల్లేశ్, శ్రీనివాస్‌గౌడ్, సలీంను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు డివిజన్ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి నియామకపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల: జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, నాయకులు



నందిగామ: జెండాకు వందనం చేస్తున్న అధికారులు



షాబాద్ పోలీస్‌స్టేషన్ వద్ద..



మొయినాబాద్‌రూరల్: హిమాయత్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో..

మువ్వన్నెల రెపరెపలు

చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు త్రివర్ణ పతాకాలను ఎగురవేసి, జాతీయ గీతం పాడుతూ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల సేవలను కొనియాడారు. పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



షాద్‌నగర్‌రూరల్: జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, నాయకులు



కొత్తూరు: తహసీల్దార్ కార్యాలయం వద్ద..



చేవెళ్లలో జెండా ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు



మొయినాబాద్: తహసీల్దార్ కార్యాలయం వద్ద..



మొయినాబాద్‌రూరల్: ఎత్‌మార్‌పల్లిలో..



షాద్‌నగర్‌రూరల్: ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న అధికారులు, నాయకులు



కేశంపేట: ఎంపీడీఓ కార్యాలయం వద్ద..



శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద..



కొందుర్గు: ఎదిర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల విన్యాసం



షాబాద్: హైతాబాద్‌లోని పాఠశాలలో..

కాంగ్రెస్‌పై విమర్శలు సరికాదు

పీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీశ్

మొయినాబాద్‌రూరల్: కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని పీసీసీ అధికార ప్రతినిధి, స్పోక్స్ పర్సన్ గౌరీ సతీశ్ పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని అజీజ్‌నగర్ చౌరస్తాలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మానయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గౌరీ సతీశ్‌తో పాటు చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి భీమ్‌భరత్ పాల్గొని వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే బండి సంజయ్ విమర్శలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ అయితే అప్పట్లో విమర్శించింది బీజేపీనే అని అన్నారు.వేతనాలు, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో దూసుకెళ్తుంటే ఓర్వలేకే విమర్శలు చేస్తున్నారన్నారు. పది సంవత్సరాల పాలనలో బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్రంలో చేసింది ఏమిలేదన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ప్రాజెక్టులు నిర్మించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. ఇకపై బీజేపీలు ఆరోపణలు చేయడం మానుకోవాలని, రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కొత్త జైపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మానయ్య, నాయకులు మహేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, దారెడ్డి కృష్ణారెడ్డి, భిక్షపతి, వెంకట్‌రెడ్డి, మాధవరెడ్డి, సత్యనారాయణ, భద్రప్ప, రాజేందర్‌రెడ్డి, రాజు, యాదయ్య, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు

ఆర్డీఓ చంద్రకళ



లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తున్న ఆర్డీఓ చంద్రకళ

శంకర్‌పల్లి: పార్టీలకతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతాయని చేవెళ్ల ఆర్డీఓ చంద్రకళ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు పథకాలను ఆదివారం ఆమె మండలంలోని ఎర్వగూడ గ్రామంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మితో కలిసి ఆమె ప్రారంభించారు. అనంతరం ఆ పథకాలకు సంబంధించిన పత్రాలు, కార్డులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. గ్రామసభలు, వార్డుసభల్లో దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరి వివరాలను అధికారులు పరిశీలించి, నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎర్వగూడ గ్రామంలో మొత్తం 73 కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు, 95 రేషన్‌కార్డులు, 242 మందికి రైతు భరోసా, ముగ్గురికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పత్రాలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శంకర్‌పల్లి మున్సిపల్ వైస్‌చైర్మన్ వెంకట్రామిరెడ్డి, మండల ప్రత్యేకాధికారి సురేశ్‌బాబు, తహసీల్దార్ సురేందర్, ఎంపీడీఓ వెంకయ్య, మండల వ్యవసాయాధికారి చైతన్య, శంకర్‌పల్లి సీఐ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


అర్హులందరికీ న్యాయం

మండల ప్రత్యేకాధికారి, ఏడీఏ రాజారత్నం

కేశంపేట: రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని మండల ప్రత్యేకాధికారి, ఏడీఏ రాజారత్నం అన్నారు. ఆదివారం మండల పరిధిలోని పోమాల్‌పల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో నాలుగు ప్రభుత్వ పథకాల్లో అర్హులకు ఆయన మంజూరు పత్రాలను అందించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులకు న్యాయం చేశామన్నారు. గ్రామంలో 59 మందికి కొత్తగా రేషన్‌కార్డులు, 33 మందికి పాతరేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లను జత చేయడం, 82 మందికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు మంజూరు పత్రాలు, ఐదుగురికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పోమాల్‌పల్లి రెవెన్యూ పరిధిలో 1215 మంది రైతు భరోసాకు అర్హులుగా ఉన్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చెర్మన్ బాబర్‌ఖాన్, తహసీల్దార్ అజాంఅలీ, ఎంపీడీఓ రవిచంద్రకుమార్‌రెడ్డి, ఎంపీఓ కిష్టయ్య, ఏఓ శిరీష, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగదీశ్వర్, యెన్నం శ్రీధర్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రమేష్, తైదా పర్వతాలు, కరుణాకర్ రెడ్డి, గ్యార సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఆర్డీఓ సరిత



అర్హులకు మంజూరుపత్రాలు అందజేస్తున్న ఆర్డీఓ సరిత, ఎంపీడీఓ బన్సీలాల్

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్రంలో నిరుపేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తోందని ఆర్డీఓ సరిత అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాలుగు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని హాజిపల్లి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ రైతు భరోసా పథకాల మంజూరు పత్రాలను ఆమె అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామారావు, ఎంపీడీఓ బన్సీలాల్, తహసీల్దార్ పార్థసారధి, నాయకులు పాల్గొన్నారు.

ఎగరని జాతీయ జెండా



మండల వ్యవసాయశాఖ కార్యాలయం

కేశంపేట: మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం గణతంత్ర దినోత్సవ వేడుకలను దూరంగా ఉంది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి శిరీష జాతీయ జెండాను ఆవిష్కరించలేదు. మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయం అద్దె భవనంలో కొనసాగుతున్నందున గ్రామ ప్రత్యేకాధికారిగా ఉన్న కాకునూర్ గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నట్లు ఏఓ శిరీష తెలిపారు. ఇదే విషయమై షాద్‌నగర్ ఏడీఏ రాజరాత్నంను సంప్రదించగా కేశంపేటలో ఉన్న మండల వ్యవసాయ కార్యాలయం అద్దె భవనం కాదన్నారు. ప్రభుత్వ భవనం అయినా, అద్దె భవనమైనా అక్కడ జాతీయ జెండాను ఎగరవేయాలని ఏఓకు తెలిపినట్టు ఆయన పేర్కొన్నారు. గత నాలుగేళ్లుగా మండల వ్యవసాయ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించడం లేదని గ్రామస్తులు తెలిపారు.

సొంత ఖర్చులతో వైకుంఠధామంలో బోరు



బోరు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

షాబాద్: గ్రామస్తుల సహకారంతో సొంత ఖర్చులతో వైకుంఠధామంలో కొత్తగా బోరు వేయించినట్లు మాజీ కో–ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సూద యాదయ్య పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని హైతాబాద్ గ్రామంలో గల వైకుంఠధామంలో కొత్తగా బోరు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైకంఠధామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామానికి చెందిన వడ్ల ఆచారి, తమ్మలి రాజు సొంత ఖర్చులతో బోరుబావిని తవ్వించారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ర్యాకల శేఖర్, దర్శన్, గ్రామస్తులు రాజుగౌడ్, గోపాల్ తదితరులు ఉన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్

వరల్డ్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ అధ్యక్షుడు జాకీర్‌షరీఫ్

షాబాద్: విద్యార్థులు బాగా చదివి ఉజ్వల భవిష్యత్ పొందాలని వరల్డ్ ఉమెన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ అధ్యక్షుడు జాకీర్‌షారీఫ్ పేర్కొన్నారు. ఆదివారం షాబాద్ మండల పరిధిలోని పోతుగల్ ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలల్లో బాగా చదివే విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని బాగా చదివి మంచి ప్రయోజకులు కావాలని విద్యార్థులకు సూచించారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ కో–ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఆయూబ్, డాక్టర్ నర్సింలు, యాదయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం



కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, కౌన్సిలర్లు

షాద్‌నగర్: మున్సిపాలిటీ పాలకవర్గ పదవీ కాలం ముగియడంతో ఆదివారం పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాలక మండల సభ్యులకు మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ శాలువాలు కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్, వైస్ చైర్మన్లు కొందూటి నరేందర్, ఎంఎస్ నటరాజన్ మాట్లాడుతూ.. గత ఐదేళ్ల కాలంలో షాద్‌నగర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. అంజయ్యయాదవ్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పట్టణ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందించారన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా తామంతా మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వెంటనే ఉంటామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చింటు, బచ్చలి నర్సింహ, శ్రీనివాస్‌గౌడ్, ఈశ్వర్‌రాజు, అనంతం, కొందూటి మహేశ్వరీ, జూపల్లి కౌసల్య, మాధురి, కృష్ణవేణి, కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిరంతరం కృషి చేశా

మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి



మున్సిపల్ పాలకవర్గంతో కమిషనర్ శ్రీనివాస్

శంకర్‌పల్లి: గడిచిన ఐదేళ్లలో మున్సిపాలిటీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి అన్నారు. పాలకవర్గం పదవీ కాలం ఆదివారం ముగియడంతో మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ అధ్యక్షతన వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్‌తో పాటు కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులను శాలువా, జ్ఞాపికలతో కమిషనర్ సన్మానించారు. అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. మున్సిపల్ ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని ఐదేళ్లలో సమర్థవంతంగా పూర్తి చేశానన్నారు. ఇంకా చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని.. సమయం తక్కువ ఉన్నందున సాధ్యపడలేదన్నారు. కోవిడ్ ద్వారా రెండేళ్లు వృథా అయ్యిందని స్పష్టం చేశారు. ఐదేళ్లలో అభివృద్ధి, సంక్షేమంలో స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య ఎంతో సహకరించారని, పాలకవర్గం తోడ్పాటు ఎనలేనిదని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కౌన్సిలర్లు సంతోష్, సంధ్యారాణి, రాధ, గోపాల్, లక్ష్మమ్మ, అశోక్, రాములు, చంద్రమౌళి, లావణ్య, శ్రీనాథ్, నూర్జహాబేగం, వాణి, శ్వేతా, కో–ఆప్షన్ సభ్యులు మహమ్మూద్, రజనీ, వెంకట్‌రెడ్డి, షబానా బేగం, నాయకులు పాల్గొన్నారు.

ప్రతీ హామీని అమలుచేస్తాం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



పథకాల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, అధికారులు

కొత్తూరు: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని తప్పకుండా అమలు చేస్తుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మండల పరిధిలోని మక్తగూడ గ్రామంలో ఆదివారం ఆయన ఆధ్వర్యంలో నాలుగు పథకాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల మాదిరిగా ప్రజాధనం వృథా కాకుండా అర్హులకు మాత్రమే ప్రభుత్వ పథకాలను వర్తింపజేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం అర్హులకు కాకుండా తమ పార్టీ నాయకులు ఇచ్చిన జాబితా ప్రకారమే పథకాలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో సభలు నిర్వహించి ప్రజల ఆమోదంతోనే అర్హులను గుర్తించిన విషయం ప్రతిపక్షాలు గ్రహించాలన్నారు. ప్రస్తుతం అర్హులుగా ఉండి పథకాలు అందని వారు సంబంధిత శాఖల అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి లీనా, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ అరుంధతి, నాయకులు హరినాథ్‌రెడ్డి, రాందాస్‌నాయక్, రాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలు నిరంతర ప్రక్రియ

కొందుర్గు: ప్రభుత్వం అందించే పథకాలు నిరుపేదలందరికీ అందుతాయని షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచనకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పుల్సుమామిడి గ్రామంలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కార్యక్రమాన్ని ప్రారంభించి, లబ్దిదారులకు ఆయా పథకాల మంజూరు ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే ఈ పథకాలు నిరంతర ప్రక్రియ అన్నారు. ఎవరైనా అర్హులకు పొరపాటున మంజూరు కాకుంటే ఆందోళనకు గురికావొద్దన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఒక్క రేషన్‌కార్డు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పార్టీలకతీతంగా పేదలందరికీ ఈ పథకాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమేశ్‌కుమార్, ఎంపీడీఓ లక్ష్మీఅనురాధ, ఏఓ సురేష్‌రెడ్డి, ఎంపీఓ లాలయ్య, ఏపీఓ నర్సింగ్‌రావు, ఏపీఎం జయమాలిని, పీఏసీఎస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శరీఫాబేగమ్, మాజీ ఉప సర్పంచ్ నర్సింలు, కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.